


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- భగవంతుని కోసం చేసే ప్రతి **సాధన.,**

  భగవంతుడు **అవసరం లేని** స్థితినే ప్రసాదిస్తుంది.

- ఈ శరీరంలో నుండి ఏది **ఖాళీ** అయితే,

  ఈ శరీరం **శవం** అయిపోతుందో... అదే ' **నేను** '.

- కాశీలోనే నివసించేవాడు - కాశీయాత్ర ఎలా **చేయగలడు?**

  భగవంతుని లోనే ఉన్నవాడు - భగవంతుణ్ణి ఎలా **చేరగలడు?**

- తలంపులే గుణములు

  తలంపులు లేని వాడే గుణాతీతుడు.

- సత్యం అన్నది **జ్ఞాతవ్యీయం** ... అంటే తెలుసుకోవలసినది.

  ధర్మం అన్నది **ఆచరణీయం** ... అంటే నిరంతరం ఆచరించ వలసినది.

- ఒకరు :- నేనెవడను **విచారణ** ఎందుకు?

  సద్గురు :- తాను **కాని దానిని.....** తాను అని అను కుంటున్నాడు కాబట్టి.